నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 16 మార్చి 2024 | పేజీలు : 10


## ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 15): కాన్షిరాం 90వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మేడిపల్లి మండల కేంద్రంలో చుక్క దయానంద ఆధ్వర్యంలోనిర్వహించిన జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాశం రాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాశం రాజు యాదవ్ మాట్లాడుతూ జయంతిని పురస్కరించుకొని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి అంబేద్కర్ ఆశయ సాధన కోసం రాబోయే తరాల్లో బలహీనవర్గాలు రాజ్యాధికారం ఏర్పాటు కోసం బాటలో ఏర్పాటుచేసిన మహనీయుడు కాన్సిరాం అని కొనియాడారు .నేటితరం యువత మహనీయుల అడుగుజాడల్లో నడువాలని ఈ సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పంగ ప్రణయ్ బండారి సాయి పాశం సత్యం పరునంది వేంకర్ సంఘపోలు యాదగిరి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో

# నోడల్ అధికారులదే కీలక పాత్ర

▶▶ అన్ని అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి ▶▶ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 15): రానున్న పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ హాలు నందు ఎస్పి, అడిషనల్ ఎస్పి, అదనపు కలెక్టర్‌లతో కలిసి సంబంధిత నోడల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పార్లమెంటు ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని కోరారు. అన్ని విషయాలపై నోడల్ టీములకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని శిక్షణ నోడల్ అధికారికి ఆదేశించారు. మొదటి ర్యాండమైజేషన్ తర్వాత పిఓ, ఏపీఓ లకు సైతం శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. మిగతా 3లో

### ఆధార్ నమోదు కేంద్రం లేక

# ప్రజల అవస్థలు

▶▶ కందుకూరులో మూత పడిన కేంద్రం ▶▶ సంవత్సరం నుండి ఇబ్బంది పడుతున్న మండల ప్రజలు ▶▶ కొత్త ఆధార్ కార్డు, మార్పులు, చేర్పులకు ఇతర మండలాలకు వెళ్ళాల్సిన పరిస్థితి ▶▶ వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు




కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 15): రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న కందు కూరు మండంలో ఆధార్ నమోదు కేంద్రం లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సంవత్సరం నుండి ఈపరిస్థితి దాపురించింది. ఆధార్ సేవలు కావాలంటే వేరే మండలాలకు వెళ్ళాల్సిందే. మండల వాసులు కొత్త ఆధార్ కార్డు ధరఖాస్తులు, మార్పులు, చేర్పులు, చేసుకోవడానికి యాచారం, ఇబ్రాహింపట్నం, మహేశ్వరం, నగ రంలోని కర్మాన్‌ఘాట్ ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తున్నది. వ్యయ ప్రయాసాలతో వెళ్ళిన పనులు త్వరితగతిన కావడం లేదు. మిగతా 2లో

### ప్రైవేటు ఆసుపత్రి కూడా

## నార్మల్ డెలివరీలు పెంచండి



- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (మార్చి 15) : ప్రైవేటు ఆసుపత్రులలో సి -సెక్షన్ ప్రసవాలను తగ్గించాలని మరియు ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందే విధంగా సామాజిక దృఎక్పథంతో కూడా బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక వైద్యులకు సూచించారు. ఈ - బర్త్ పోర్టల్ ను ఉపయోగించాలని కోరారు. మిగతా 2లో

## మా భూములు పట్టా చేయిస్తానని మమ్మల్ని నమ్మించి మోసం చేశాడు...!



షామీర్పేట, మేజర్ న్యూస్ (మార్చి, 15) : మా భూములు పట్టా చేయిస్తానని నాలుగున్నర ఎకరాల భూమిని నమ్మించి వేరే వారికి విక్రయించాడని అప్పల కొమరయ్య, అప్పల గౌరయ్య, అప్పల రాజు యాదవ్ శుక్రవారం మీడియాతో తెలిపారు. మిగతా 3లో

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భార్యాభర్తలు

▶▶ ఆనాథులైన చిన్నారులు ▶▶ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని బంధువులు, గ్రామస్థుల ధర్నా ▶▶ గంటపాటు స్తంభించిన ట్రాఫిక్





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 15) : చేవెళ్ల మండలం మల్లారెడ్డిగూడ గేట్ సమీపంలో గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో షాబాద్ మండలం బొబ్బిలిగామ గ్రామానికి చెందిన భార్య నవనీత అక్కడికక్కడే మృతి చెందగా భర్త మల్లేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న మల్లయ్య అలియాస్ మల్లేష్ శుక్రవారం తెల్లవారు జామున ఉస్మానియా ఆసుపత్రిలో మృతి చెందాడు. భార్యాభర్తలు ఇద్దరు మృతి చెందడంతో మృతుని కూతురు మనస్వి, కుమారుడు యశ్వంత్ ఆనాథులయ్యారు. మిగతా 2లో

## పద్మశాలి కులస్థులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం

**బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీబీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 15) : రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పద్మశాలి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీబీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశచరిత్రలోనే మొదటిసారిగా పద్మశాలి కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన పద్మశాలి కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థికంగా బలపడుతారని తెలిపారు. దీంతో పాటు చేనేత వృత్తిలో ఉన్న వారికి ఎంతో దోహదపడుతుందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో పద్మశాలి కులస్తుల గురించి ఏ పార్టీ పట్టించుకోలేదని అన్నారు. మొట్టమొదటి సారిగా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి పద్మశాలి కులస్తులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభపరిణామమని ఆయన వెల్లడించారు.

## పీరంచెరువు ఉర్దూ కమాన్ వద్ద రోడ్డుకు ప్యాచ్‌వర్క్‌లు చేపట్టాలి : మొహమ్మద్ అమీన్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 15) : నూతనంగా వేసిన రోడ్డుపై మట్టిని తొలగించాలని పీరంచెరువు మాజీ వార్డు సభ్యులు మొహమ్మద్ అమీన్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పీరంచెరువు ఉర్దూ కమాన్ వద్ద రోడ్డు చెడిపోయిందని ప్యాచ్‌వర్క్‌ను కార్పోరేషన్ అధికారులు చేపట్టారన్నారు. రోడ్డుకు ప్యాచ్ వర్క్ చేసి 15 రోజులు కావస్తున్నా, రోడ్డుపై వేసిన మట్టిని మాత్రం తొలగించడం లేదని తెలిపారు. దీంతో ఈ రోడ్డు మార్గాన ప్రయాణం చేసే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెల్లడించారు. కార్పోరేషన్ అధికారులు వెంటనే ఈ మట్టిని తొలగించి దీని పక్కన కూడా రోడ్డు మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మెధక్‌పల్లి హనుమాన్ దేవాలయ అభివృద్ధికి డాక్టర్ భీమ్లాల్‌నాయక్ సహకారం



తలకొండపల్లి, మేజర్ న్యూస్ (మార్చి 15) : దేవాల యాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని బాణావత్ చందు చారి టబుల్ ట్రస్టు చైర్మెన్, డాక్టర్ భీమ్లాల్‌నాయక్ అన్నారు. మెదక్ పల్లి గ్రామంలో వెలసిన హనుమాన్ దేవాలయ అభివృద్ధికై తన బాణావత్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో 10వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా బానావత్ చందు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ భీమ్ లాల్ నాయక్ మాట్లాడుతూ హిందు సనాతన ధర్మాలకు నిలయాలైన దేవాలయల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. నిరుపేదలకు సహకారం అందించాలన్న ఉద్దేశంతోనే తన తండ్రి కీర్తీశేషులు చంద్రునాయక్ పేరుపై బాణావత్ చందు చారిటబుల్ ట్రస్టు స్థాపించి తన వంతు సాయ సహకారాలు అందివ్వడం జరుగుతుందని భీమ్లాల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డ మీది తండా మాజీ ఉప సర్పంచ్ శేశ్య నాయక్, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గోన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డు శ్రీ సాయికాలనీ ఆనంద్‌నగర్ కాలనీ ఆనంద్ ఎన్‌క్లేవ్‌లలో తమ సొంత నిధులతో రూ.1.80 లక్షలతో 120 ట్రిప్పుల మొరం వేయించి రోడ్లలో ఇబ్బంది కాకుండా జేసీబీతో చదును చేయించిన కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భార్యాభర్తలు



***మొదటిపేజీ తరువాయి...*** చిన్నతనంలోనే తల్లిదండ్రులను పొగొట్టుకోవడంతో పిల్లలు దిక్కులేనివారయ్యారని గ్రామసుథలు కన్నీరుమున్నీరయ్యారు. ముందుగా వెళ్తున్న బైక్‌ను వెనుక నుంచి వచ్చిన కారు బలంగా ఢీకొట్టడంతో భార్యాభర్తలిద్దరు మృతి చెందారని, ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రదీప్‌కుమార్ తెలిపారు.బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ధర్నా....రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలిద్దరు మృతి చెందడంతో పిల్లలు అనాథులయ్యారని, నవనీత, మల్లయ్య పిల్లలకు న్యాయం చేయాలని మృతుని బంధువులు, గ్రామస్థులు శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్–బీజాపూర్ రహదారిపై ధర్నా చేపట్టి పోలీస్ స్టేషన్ ముందు రాస్తారోకో నిర్వహించారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయకుంటే శవాలతో ధర్నా చేస్తామని ఆసుపత్రి ఆవరణలో ఆందోళనకు దిగారు. గంట పాటు ధర్నా చేయడంతో రోడ్డుపై ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. రాజేందర్‌నగర్ ఎస్‌వోటి ఏసీపీ రమణగౌడ్ మృతుల బంధువులను, గ్రామస్థులను సమూదాయించారు. కారు యాజమాని అందుబాటులో లేదని, జరిగిన విషయాన్ని తెలిపి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## మోడీ రోడ్‌షోకు తరలివెళ్లిన బీజేపీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 15) : రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా దుద్దాల లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం బీజేపీ పార్టీ నార్సింగి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు చిక్కిరి భిక్షపతి ఆధ్వర్యంలో ప్రధాని మోడీ రోడ్‌షోకు పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోడీ సారధ్యంలో బీజేపీ అత్యధిక మెజారిటీ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లిపల్లి బుచ్చిరెడ్డి, రంగారెడ్డి జిల్లా యువమోర్చా కార్యవర్గ సభ్యులు గోవిందుగారి క్రాంతి, ఉపాధ్యక్షులు దండోట్టికర్ నాగేష్, ప్రధాన కార్యదర్శులు గోవిందిగారి శివరాజ్, డాకూరి నవీన్, యువమోర్చ అధ్యక్షులు కావలి సురేందర్ ముదిరాజ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు సొంటి చంద్రశేఖర్ అప్ప, కిసాన్ మోర్చా అధ్యక్షులు దుద్దాల మల్లేష్, శివరాజ్, మహేష్, చెన్నయ్య, శేఖర్, రవీందర్, అనిల్‌రెడ్డి, మల్లేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన జర్నలిస్టులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 15) : తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియామకమైన శ్రీనివాస్ రెడ్డిని శుక్రవారం తలకొండపల్లి మండలం జర్నలిస్టు నాయకులు కలవడం జరిగింది. టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులోని ప్రెస్ క్లబ్‌లో అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి వారితో మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, తలకొండపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దరువుల శంకర్, ప్రధాన కార్యదర్శి చప్పిడి తిరుపతి, కమిటీ సభ్యులు తక్కెళ్ళపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేటు ఆసుపత్రి కూడా

# నార్మల్ డెలివరీలు పెంచండి

***మొదటిపేజీ తరువాయి...*** ఈరోజు గచ్చిబౌలిలోని ఏ.ఐ.జి– హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రంగారెడ్డి జిల్లాలో గల రిజిస్టర్డ్ ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులకు మరియు గైనకాలజిస్టులకు పిసి అండ్ పి ఎన్ డి టి చట్టము, చట్టము మరియు సరోగసి చట్టంపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాష్ట్ర సంయుక్త సంచాలకులు డాక్టర్ పద్మజా పాల్గొని, ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధన లు సి–సెక్షన్ డెలివరీ విధానములో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని తెలిపారు. అదేవిధంగా చట్టబద్ధ గర్భస్రావాలు చేసేటప్పుడు కూడా నిర్దిష్ట ప్రమాణాలు పాటించాలని తెలిపారు. లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సి–సెక్షన్ ఆడిట్ చేసేటప్పుడు తప్పనిసరిగా తగిన రికార్డులు చూపించాలని ప్రైవేట్ వైద్యులకు సూచించారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా ఆరోగ్య రంగంలో అభివృఎద్ధి చెందినప్పటికీ కూడా నార్మల్ డెలివరీలు మరియు 0–6 సంవత్సరముల పిల్లల సెక్స్ రేషియో (లింగ నిష్పత్తి) లో వెనుకంజలో ఉండడానికి గల కారణాలను అధిగమించడానికి ప్రయత్నించాలని వైద్యులను ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాఎజన ప్రోగ్రాం ఆఫీసర్, మాత శిశు ఆరోగ్యం మాట్లాడుతూ మెటర్నల్ ప్రోటోకాల్స్ మరియు సరోగసి ప్రోటోకాల్స్ తప్పనిసరిగా రికార్డు నిర్వహించి సంబంధిత అధికారులకు మరియు బర్త్ మానిటరింగ్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు.ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే ప్రతి కేసును సంబంధిత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో నమోదు చేయవలసిందిగా జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ అరుణకుమారి తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్య వైద్యులు, గైనకాలజిస్టులు పాల్గొన్నారు.

### ఆధార్ నమోదు కేంద్రం లేక

# ప్రజల అవస్థలు

***మొదటిపేజీ తరువాయి...*** పొద్దస్తామనం ఎదురుచూడాల్సి వస్తున్నది. కొన్ని కేంద్రాలలో టోకెన్ ఉండడంతో ఇక్కడి నుండి వెళ్ళే సరికి టోకెన్లు పూర్తి అవుతున్నాయి,దీంతో ప్రజలు చిన్న పిల్లలను తీసకుని కిరాయి ఆటో, లేదా సొంత వాహనాలలో ఉదయం 5 గంటలకే ఆధార్ కేంద్రాలకు చేరుకుంటున్నారు. ప్రస్తుతం ఆధార్ కార్డు ఆధారం అయిన పరిస్థితుల్లో అనివార్యం అయింది. ప్రభుత్వ పథకాల నేపథ్యంలో ముందు చూపుగా ప్రతి కేంద్రంలో ప్రజలు బారులు తీరుతున్నారు. దీంతో మండల వాసులు దూర ప్రాంతాలకు వెళ్ళి ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని మూతపడిన ఆధార్ సేవా కేంద్రాన్ని తెరిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఆధార్ కేంద్రం లేక ఇబ్బంది పడుతున్నం



**గంగుల వెంకట్‌రెడ్డి, నేదునూరు గ్రామం**

–మండలంలో ఆధార్ సేవా కేంద్రం లేక ఇబ్బందులు పడుతున్నం. ఆధార్ అప్డేట్ కోసం యాచారం మండల కేంద్రానికి ఉదయం 6 గంటలకు వెళ్ళాం.అప్పటికే అక్కడ చెప్పులతో లైన్ ఉన్నది. పిల్లల స్కూల్ బంద్ చేసుకుని దూర ప్రాంత్రాలకు వెళ్ళలేక పోతున్నాం. వెంటనే మూతపడిన ఆధార్ కేంద్రం తెరిపించాలి

## ఇప్పటికే మూడు సార్లు వెళ్లాం అయిన పరిష్కారం కాలేదు



**దేశం సుదర్శన్‌రెడ్డి, కందుకూరు మండల కేంద్రం**

– ఆధార్ అప్డేట్‌కు మా కుమారులను తీసుకుని నందివనపర్తికి ఇప్పటికే మూడు సార్లు వెళ్ళాం. అయిన సమస్య పరిష్కారం కాలేదు. ప్రభుత్వం అధికారులు ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.

### 200 టచ్ పాయింట్స్‌ను చేరుకునేందుకు

## విస్తరణ కార్యక్రమంతో సిట్రోజెన్ నెట్ వర్క్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రముఖ ఫ్రెంచ్ వాహన తయారీ సంస్థ ఇట్రోజెన్ 2024 చివరి నాటికి 200 సేల్స్ అండ్ సర్వీస్ టచ్ పాయింట్స్‌ను సాధించాలనే లక్ష్యంతో తన నెట్ వర్క్ విస్తరణ కార్యక్రమంతో ప్రతిష్ఠాత్మకమైన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ పరివర్తనాత్మక చొరవ, సాటిలేని సిట్రోయన్ బ్రాండ్ అనుభవాన్ని అందించడంలో బ్రాండ్ అంకితభావాన్ని నొక్కి చెబుతోంది.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో

# నోడల్ అధికారులదే కీలక పాత్ర

మొదటిపేజీ తరువాయి...

ఎన్నికల సామాగ్రికి సంబంధించి ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయి నోడల్ అధికారులతో సంప్రదింపులు చేస్తూ ఎన్నికల సామాగ్రిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎన్నికల మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి, డిడబ్ల్యుఓకు ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్ లో భాగంగా అవసరమైన వాహనాల ఏర్పాటు, అంతర్రాష్ట్ర సరిహద్దులలో ,జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో సిబ్బంది ని ఏర్పాటు చేయాలని, ఇందులో పోలీస్ ,ఆర్టీవో, ఆర్టీసీ, ఎక్సైజ్ ఉద్యోగులను నియమించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల యాప్ లతో పాటు, ఎంసీఎంసీ, సి- విజిల్ పై కంప్యూటరైజేషన్ ఆన్లైన్ శిక్షణ ఇవ్వాలని, కంప్యూటరైజేషన్ నోడల్ అధికారి కి ఆదేశించారు. పట్టణ స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, ముఖ్యంగా వలస కూలీలు, దివ్యాంగులు, మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి హోం ఓటింగ్ పై సరైన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిందిగా స్వీప్ నోడల్ అధికారికి ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, అంతర్ రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్ట్ ల ఏర్పాటు, సెక్టోరల్ అధికారుల నియామకం, తదితర విషయాలపై దృష్టి సారించాలని అదనపు ఎస్పి కొట్టిరెడ్డి తో కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 24 గంటలు, 42 గంటలు, 72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలపై ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తూ ముందుకువెళ్లాలని ఎన్నికల ప్రవర్తన నియమావళి నోడల్ అధికారికి, ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ వీటన్నిటి పై సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే మీడియా నిర్వహణ, పెయిడ్ న్యూస్ తనిఖీ చేయడం ,ప్రకటనల ముందస్తు అనుమతి వంటి వాటిపై మీడియా నోడల్ అధికారి దృష్టి సారించాలన్నారు. కమ్యూనికేషన్ ప్లాన్ రూపొందించడం, ఓటరు జాబితా తయారు పై సంబంధిత నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించడం, సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. ఎన్నికలలో అక్రమాల నివారణకు ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, టీంలు కృషి చేయాలని తెలిపారు. ఎఫ్ ఎస్ టివిఎస్టి, ఎస్ఎస్టి, వివిటి, ఎం సి సి టీంలకు వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా ఎస్పి పి కోటి రెడ్డి మాట్లాడుతూ జిల్లా లో ఉండే చెక్ పోస్టుల దగ్గర సిసి కెమెరాలు ఏర్పాటు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 24 గంటలు, 42 గంటలు, 72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలపై ,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తూ ముందుకు సాగాలని ,పోలీస్ సిబంది విధి నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరుగ కుండ చూడాలని, ఎన్నికల నియమ నిబంధనల పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలనీ పోలీస్ సిబంద్దికి ఆదేశించారు. సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, ఎస్పీ కోటి రెడ్డి, అడిషనల్ ఎస్ పి రవీందర్ రెడ్డి, తాండూర్ ఆర్ డిఓ శ్రీనివాసులు, నోడల్ అధికారులు, డిఎస్పిలు, సిఐలు, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

### విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత





షామిర్ పేట,మేజర్ న్యూస్(మార్చి,15): షామిర్ పేట మండలంలోని తూము కుంటా మున్సిపాలిటీ లోని దేవర యాంజల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల లో శుక్రవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,11 వ వార్డు కౌన్సిలర్ పచ్చిమడ్ల నర్సింగరావు గౌడ్, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహ్మా రెడ్డి, బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డి లు హాజరై మాట్లాడుతూ... పదోవ తరగతి విద్యార్థులు శ్రద్ధతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు తీసుకొచ్చి, పాఠశాలకు, తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.గత 8 సంవత్సరాల నుండి బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డి వారి తండ్రి బర్రెంకబాయి దేవేందర్ రెడ్డి జ్ఞాపకార్థం 10వ, తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు, పెన్సిల్లు,జామెట్రీ సెట్లు అందజేస్తున్నారని అన్నారు.. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా అందజేశారు.ప్రతి సంవత్సరం 10వ, తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్నందుకు బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డినీ పాఠశాల వారు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపినారు. పాఠశాల పిఈటి రాధిక 10వ, తరగతి విద్యార్థులు సర్టిఫికెట్లు భద్రపరచు కోవడానికి విద్యార్థులకు ఫైల్స్ అందజేశారు.అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేష్, ఉపాధ్యాయులు హరికృష్ణా రెడ్డి, సుధాకర్,తిరుమల ప్రసాద్, రాణి,సుధాకర్ రెడ్డి,రమాదేవి,రేష్మ బేగం,ప్రశాంత్ నాయక్, రామ్మోహన్, మంజులత,రాధిక, కామేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు పట్ల ఎర్రమల మొగులన్న హర్షం



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 15):రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల దళిత దండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమల మొగులన్న హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 16 కార్పొరేషన్లలో అందులో మూడు ప్రత్యేక కార్పొరేషన్లలో మాదిగ మాదిగ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, క్యాబినెట్ బృందానికి తెలంగాణ దళితదండు రాష్ట్ర కమిటీ తరఫున నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాదిగల కార్పొరేషన్ కు ప్రత్యేకంగా రూ 100 కోట్లు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల పక్షాన ఉండాలని కోరారు. క్యాబినెట్లో, ఎమ్మెల్సీ స్థానాలలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మూడు ఎంపీ సీట్లలో మాదిగ లకు రెండు సీట్లు కేటాయించాలని, తెలంగాణ ఉద్యమకారుడు అయిన రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవికి ఎంపీ టికెట్ ఇవ్వాలని, ఒకటి జర్నల్ లో కేటాయించాలని, జనాభా దామాషా ప్రకారం 12 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, విద్య హక్కు చట్ట ప్రకారం ఇప్పుడు2024-2025 విద్యా సంవత్సరం సంబంధించి ప్రైవేట్ స్కూల్లో 25% సీట్లు ఫ్రీగా ఎస్సీలకు కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత దండు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బచ్చల కూర బాలరాజు, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు మల్లెల వెంకటస్వామి, ఇన్చార్జి జిలకర కృపాకర్ కొల్లాపూర్ మండల అధ్యక్షులు ఎం నరసింహ, బి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మా భూములు పట్టా చేయిస్తానని

# మమ్మల్ని నమ్మించి మోసం చేశాడు!

మొదటిపేజీ తరువాయి...

వివరాల ప్రకారం... మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 120లో మా భూమి మాకు కావాలని అధికారుల చుట్టూ తిరుగు తున్నామని, జిల్లా ప్రజావాణిలో కూడా వినతి పత్రం ఇచ్చామని పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కు కూడా వినతి పత్రం ఇచ్చామని అన్నారు. ఇంతవరకు ఎలాంటి స్పందన లేకపోవడంతో మీడియా ముందుకు వచ్చామని తెలిపారు. మా భూములు మాకు ఇప్పించాలని కోరారు.మా తాతలు 45 సంవత్సరాల క్రితం సాయబుల దగ్గర నుంచి తీసుకున్న భూమి అప్పటినుంచి సాగు చేసుకుంటుమని, లక్ష్మాపూర్ మూడు చింతలపల్లిలో ఏ ఒక్కరిని అడిగిన మా తాత మా నాన్న గురించి ఈ భూమి మాది అని చెప్తారని అన్నారు. మా తాతల నుండి ఇప్పటివరకు మేము రైతులము, మా అన్న ఇండియన్ ఆర్మీలో పని చేశారు. మాకు పొలం తప్ప వేరే దిక్కు లేదు. హరి మోహన్ రెడ్డి లక్ష్మాపూర్ చెరువు కింద ఉన్న సర్వేనెంబర్ భూమి, ఇక్కడ నా భూమిని చూపెట్టి పట్టా ఎలా చేశాడో అధికారులు, మాజీ మంత్రి మల్లారెడ్డి అండదండలతో పట్టా చేస్తున్నట్టు తెలుస్తుందని ఆరోపణలు చేశారు. హరి మోహన్ రెడ్డి మమ్మల్ని బెదిరిస్తూ, మాకు బీఆర్ఎస్ పార్టీ చామకూర మల్లారెడ్డి అండదండలు ఉన్నాయని మమ్మల్ని బెదిరిస్తూ మాపైన దాడి చేయడానికి సిద్ధమవుతున్నాడని పేర్కొన్నారు. ఇదే విషయమై పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. హరి మోహన్ రెడ్డి మాపైన దాడి చేసే అవకాశాలు ఉన్నాయని పోలీస్ స్టేషన్లో మేము ఫిర్యాదు చేశాము. మాపైన మా కుటుంబ సభ్యుల పైన దాడి చేస్తే హరి మోహన్ రెడ్డి దే బాధ్యత అని అతని ద్వారా మాకు రక్షణ కల్పించా లని పోలీసులను, కలెక్టర్ ని వేడుకుంటున్నామన్నారు. అప్పల కొమరయ్య, అప్పల గౌరయ్య, అప్పల మల్లేష్, రాజు యాదవ్, గొట్టం కిష్టయ్య, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గార్డెన్ స్పైస్ కిచెన్ రెస్టారెంట్ను ప్రారంభించిన చైర్ పర్సన్ మంజుల



రెస్టారెంట్ను ప్రారంభిస్తున్న చైర్పర్సన్ మంజుల

వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 15)ః వికారాబాద్ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన గార్డెన్ స్పైస్ కిచెన్ రెస్టారెంట్ను వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రెస్టారెంట్ ను సందర్శించి రెస్టారెంట్ యాజమాన్యం జీవన్, కమల్, విజయ్ రంజన్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కాంగ్రెస్ నాయకులు హాసీబ్, దీపు, సందీప్, డిఎస్ జాన్ విక్టర్, పాస్టర్ సైలాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుప్త నిధుల కోసం తవ్వకాలు

## చేసే వారిపై కేసు నమోదు

### కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి



కుల్కచర్ల మేజర్ న్యూస్ (మార్చి 15)ః గుప్త నిధుల కోసం తవ్వకాలు చేసే వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు. పోలీస్లు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ దగ్గర ఒ ఇంట్లో గురువారం తవ్వకాల జరుపుతున్నారని అక్కడికి వెళ్లి తనిఖీ చేయడం జరిగిందన్నారు. అక్కడ వడ్ల అనంతయ్య (55) ఇంట్లో తను దగ్గర ఉండి సుదర్శన్ చారీ, రాము చారీ, శివ, కప్పెర శ్రీనివాస్, దేవరకొండ అర్జున్ లతో కలిసి ఇంట్లో పసుపు కుంకుమ పువ్వులు పెట్టుకొని తవ్వకాలు చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. అట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు.

# ఓటరు నమోదుకు అవగాహన కల్పించాలి




**పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించిన తాసిల్దార్, ఎంపీడీవో**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 15): మండలంలోని గ్రామాలలో 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని తాహసీల్దార్ కె.గోపాల్, ఎంపీడీవో సరిత పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకేపీ సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశం మందిరం ఏర్పాటు చేసిన సమావేశాలో పాల్గొన్నారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేబర్ రిపోర్ట్ పెంచాలని, ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో నీడ, మంచినీటి సదుపాయం కల్పించాలన్నారు.గ్రామాలలో వంద శాతం ఇంటి పన్ను వసూలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో రవిందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు,ఈసీలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తరగతి గదిలోనే సమయం గడపాలి : చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 15) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ, శ్రీచైతన్య, వివేకానంద డిగ్రీ కళాశాలలో పరిసర్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ మాట్లాడుతూ.... విద్యార్థులు ఎక్కువ సమయాన్ని కళాశాల తరగతి గదిలోనే గడపాలన్నారు. విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. సెల్‌ఫోన్, సోషల్‌మీడియా, వాట్సాప్, యూట్యూబ్‌కు దూరంగా ఉండాలన్నారు. ప్రతి రోజు కళాశాలకు రావడం వల్ల సమాజంలో జరిగే విషయాలు తెలుస్తాయన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు మంచి స్నేహబంధంతో ఉండి భవిష్యత్‌లో ఏ విధంగా ముందుకెళ్లాలో ఉద్యోగం ఎలా సంపాదించాలనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, శ్రీశైలం, మల్లేష్, అనురాధ, ఏబీవీపీ నగర కార్యదర్శి మహిపాల్, సంయుక్త కార్యదర్శి ప్రవీణ్, ధీరజ్, ప్రణయ్, నితీష్, కిషోర్ తదితరులు ఉన్నారు.

## ఓల్టేజి సమస్య నియంత్రణకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు - కాంగ్రెస్ యువ నాయకుడు జాంగీర్

కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 15 ) : రైతులకు ఓల్టేజి సమస్య నియంత్రణకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ యువనాయకులు జాంగీర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామం నీలంబాయి వద్ద రైతులకు కరేంటను అందించాలనే ఉద్దేశ్యంతో షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్‌సహకారంతో 100 అస్వర్ల ట్రాన్స్‌ఫార్మను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాంగీర్, అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో రైతులు బాగుంటే దేశం బాగుంటుందని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. గ్రామంలో రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సౌకర్యం కల్పించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, బల్వంత్‌రెడ్డి,సురేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సుదాకర్‌గౌడ్, పెంటారెడ్డి, మాల్లారెడ్డి, బాలకృష్ణ, సత్యనారాయణగౌడ్‌లు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**-అంగన్‌వాడీలో పౌష్టికాహారం**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 15) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్ల ఆటాపోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా సీడీపీవో శోభరాణి మాట్లాడుతూ.....మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.ఎక్కడైతే మహిళలు గౌరవించబడుతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్నారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని అన్నారు. స్త్రీ లేనిది సృష్టి లేదని, స్త్రీలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని సూచించారు. అంగన్‌వాడీలో చదువుతో పాటు పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు. కిషోర బాలికల రక్తహీనత, పోషకాహార లోపాన్ని తగ్గించాలన్నారు. చిరుదాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రవీణ, ఉమారాణి, జంగమ్మ, అఫియానుర్జానా, ఆయా మండలాల అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

## సైన్స్ ఫెయిర్‌లో చేవెళ్ల విద్యార్థికి మొదటి బహుమతి

**-విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 15) : చేవెళ్ల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జావేద్ పటన్‌చెరు మండలం రాంచంద్రాపురంలో జరిగిన సైన్స్‌ఫెయిర్‌లో మొదటి బహుమతి సాధించాడు. అగస్త్య ఫౌండేషన్ టీచర్ రమేష్ చేవెళ్ల పాఠశాల టీచర్ సుధాకర్ చేతుల మీదుగా బహుమతి అందుకున్నాడు. విద్యార్థుల మేథోశక్తిని పెంపొందించేందుకు సైన్స్‌ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

## పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చి15):రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు పద్మశాలి కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా శుక్రవారం గాంధీభవన్ లో పద్మశాలి చేనేత విభాగం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్, మాజీ గ్రేటర్ హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు మచ్చ వరలక్ష్మి, చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాసులు, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మసున రవికుమార్, గ్రేటర్ హైదరాబాద్ రివర్ సెల్ ప్రెసిడెంట్ ఏలే నరేంద్ర నేత, భువనగిరి డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గుర్రం శ్రీనివాస్ నేత, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బలే ప్రవీణ్ నేత, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య నేత, బొడ్డ శివకుమార్ నేత, కోనంపేట నర్సింగరావు నేత, వంశీ నేత తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ కార్పోరేషన్ ఏర్పాటు హర్షణీయం





షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 15): కమ్మ సామాజిక ప్రగతికోసం తెలంగాణ ప్రభుత్వం కమ్మ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని కమ్మ సేవా సమితి షాద్‌నగర్ పాతూరి వెంకట్రావు, కార్యదర్శి పినపాక ప్రభాకర్ అన్నారు. కమ్మ కార్పోరేషన్ ఏర్పాటుపట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కమ్మ సామాజిక వర్గ ప్రగతిని దృష్టిలో పెట్టుకొని కార్పోరేషన్ ఏర్పాటు చేసిందని, ఈ అవకాశాన్ని అర్హులైనవారు సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తామన్నారు. కార్పోరేషన్ ఏర్పాటుపట్ల హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలి

**-ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి**

**-వేం నరేందర్‌రెడ్డిని కలిసిన ఏనుగు జంగారెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 15): లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, జీడీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలని సూచించినట్లు జంగారెడ్డి తెలిపారు.

# తల్లి బిడ్డల సంరక్షణనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

**– బీజేపీ జాతీయ మోర్చా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్**



సమావేశంలో మాట్లాడుతున్న కే.లక్ష్మణ్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 15) : తల్లి బిడ్డల సంరక్షణనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక ఆర్థిక, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నట్లు బీజేపీ జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓఎన్‌జిసి సంస్థ సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా దాదాపు నాలుగు వందల మంది గర్భిణిలకు, బాలింతలకు పిల్లలకు ప్రధాని నరేంద్ర మోదీ న్యూట్రిషన్ కిట్లను ఎస్టీ మోర్చ జాతీయ కార్యవర్గం సభ్యులు నానావత భిక్కునాథ్ నాయక్, బిజేపీ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డితో కలసి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ తాను పుట్టిన గడ్డ ఘట్‌కేసర్ ఉమ్మడి మండల మహిళల సంరక్షణకు రూ.2.5 కోట్లతో న్యూట్రీషియన్ కిట్ల పంపిణీ తో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని రంగాలలో భాగస్వాములను చేసినట్లు తెలిపారు. యుద్ధ విమానాలలో 15 శాతం మహిళలకు కేటాయించారని, త్రిబుల్ తలాకు చట్టాన్ని రద్దుచేసి ముస్లిం మహిళల హక్కులను కాపాడినట్లు చెప్పారు. మహిళల అభ్యుతికి పెద్ద పీటవేస్తున్నారని, గత ప్రభుత్వాలు చేయని విధంగా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కట్టించి ఆత్మగౌరవాన్ని కాపాడారని అన్నారు. చట్ట సభలలో మహిళలకు 33 శాతం కేటాయించి ప్రాధాన్యతనిచ్చిన ప్రధాని మోదీని మహిళలు ఆశీర్వదించి మూడోసారి ప్రధానమంత్రిని చేయాలని కోరారు. గర్భిణిలు, పిల్లలకు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ ఆరోగ్యంగా ఉంటు ందని, వారి ఆరోగ్యం కోసం ప్రధాని ప్రత్యేక చొరవతో న్యూట్రిషిన్ కిట్లు అందిస్తు న్నామని తెలిపారు. పోషకాహారం తోనే ఆరోగ్యం వస్తుందని ప్రతి ఒక్కరు సంక్ర మంగా న్యూట్రిషన్ ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన్ రెడ్డి, వైద్యాధికారి శ్రావ్య, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, మెట్టు బాల్‌రెడ్డి, బీజేపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు చలువాది ప్రవీన్ రావు, నాయకులు అచ్చిని నర్సింహా, తౌర్యానాయక్, కిషన్ నాయక్, నల్లవెల్ల శేఖర్ ముదిరాజ్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



న్యూట్రీషన్ కిట్లు పంపిణీ చేస్తున్న కే.లక్ష్మణ్.

## పేదింటి ఆడబిడ్డ పెళ్ళీలకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ తోడ్పాటు – ఎమ్మెలే చామకూర మల్లారెడ్డి



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 15) : పేదింటి ఆడబిడ్డల పెళ్ళీలకు షాదిముబారక్, కళ్యాణ లక్ష్మి ఎంతో తోడ్పాటునిస్తుందని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయం ఆవరణలో శుక్రవారం 17 మందికి షాదిముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ షాదిముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన్ రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, సింగిరెడ్డి సాయిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, నాయకులు సామల బుచ్చి రెడ్డి, నర్రి కాశయ్య, బద్దం జగన్ మోహన్ రెడ్డి, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మోటుపల్లి శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన కార్మికులు ఎక్స్‌గ్రేషియా కొరకు ధరఖాస్తులు ఆహ్వానం

● జిల్లా సహాయ కార్మిక కమిషనర్ శ్రీనివాసరావు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 15): ప్రమాదవశాత్తు చనిపోయినా, అంగవైకల్యం పొంది న కార్మికులకు ఎక్స్ గ్రేషియాను పొందాల్సి ఒదిగా జిల్లా సహాయ కార్మిక కమిషనర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్స్ గ్రేషియా పొందేందుకు వీలుగా కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఈశ్రమ్ పోర్టల్‌ను ఏర్పాటు చేయడం జరిగిం దని, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఈ పోర్టులో తమ పేరును నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన కింద 2022 మార్చి 31 వరకు ఈశ్రమ్ పోర్టల్ లో పేరు నమోదు చేసు కుని, ప్రమాదవశాత్తు చనిపోయి న కార్మికుల నామినీలకు రూ. 2 లక్షలు, అంగ వైకల్యం పొందిన కార్మికుడికి రూ. లక్ష ఎక్స్ గ్రేషియా అందించనున్నదని తెలిపా రు. ఎక్స్ గ్రేషియా కొరకు కలెక్టరేట్ లోని సహాయ కార్మిక కమిషనర్ కు మార్చి 31 లోపు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు కార్యాలయ పనివేళలో కలెక్టరేట్ లోని రూమ్ నెం. ఎస్–21 - ఎస్–22 నందు సంప్రదించవలసినదిగా ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం రాష్ట ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది

● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



బీసీ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 15): ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం రాష్ట ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మూడు రోజుల క్రితం రాష్ట క్యాబినెట్ 16కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. తాండూరు సెగ్మెంట్ ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో శుక్రవారం నాడు ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తాండూరు లో నా గెలుపు కోసం ముదిరాజ్ ల పాత్ర ఎంతగానో ఉంది అని ఆయన అన్నారు ముఖ్యంగా మహారాజ్ ల కుటుంబం కృషి బాగా ఉన్నది అని ఆయన చెప్పారు. గతంలో కులం పేరుతో ప్రారంభించారు తప్ప ఆ కులం వారికి పెద్దగా లబ్ది జరుగలేదు అని ఆయన అన్నారు. కేవలం కమిషన్ ల పైననే శ్రద్ధ పెట్టారు అని అన్నారు రాష్ట్రంలో ఒక్క కుటుంబంను పక్కన పెడితే 30వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంతో 30 వేల కుటుంబాలకు లబ్ధి జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ముదిరాజ్ లకు ఇచ్చిన మాట ప్రకారం ముదిరాజ్‌ల భవనానికి కుడా శ్రీకారం చుడుత అన్నారు. స్మశాన వాటిక నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తా అని అన్నారు. తాండూరు లో అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఇచ్చిన మాదిరిగా ఎంపీ ఎన్నికల్లో కుడా మెజార్టీ ఇవ్వాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దారసింగ్, నేతలు డాక్టర్ సంపత్ కుమార్, రాజ్ కుమార్, తాండూరు సెగ్మెంట్ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లొంక నర్సింహులు, ఉత్తమ చంద్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సోషల్ మీడియా మిత్రులు అసత్యప్రచారాలు మానుకోవాలి

● మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్



మర్పల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 15): స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బిఆర్ఎస్ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... టిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రతిపక్ష నాయకునిగా డిఎం అండ్ ఎచ్ఓను ప్రశ్నించిన వీడియోను మళ్లీ ఇప్పుడు ప్రచారం చేయడం మానుకోకపోతే తాము ఊరుకునేది లేదన్నారు. ప్రమాదానికి గురైన మహిళను అప్పటి టిఆర్ఎస్ మంత్రి సబితా ఇంద్రా రెడ్డితో మాట్లాడి అపోలో ఆసుపత్రిలో చేర్పించిన ఘనత ప్రసాద్ కుమార్‌కి దక్కుతుందని అన్నారు. 120 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్ ప్రభాకర్ రెడ్డి, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ భరత్ కుమార్, నాయకులు హర్షవర్ధన్ నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ జన్మదిన వేడుకలు



ఎంపీపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మైనారిటీ నాయకులు



ఎంపీపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కౌన్సిలర్ శంకర్‌నాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 15): కొడంగల్ మండల ఎంపీపీ ముద్దప్పదేశ్ ముఖ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహిం చారు. శుక్రవారం ఎంపీపీ జన్మదినం సందర్భంగా మైనారిటీ నాయకులు ఎస్.ఎం.గౌసన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నయీం, మండల మైనారిటీ అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్, మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్, ముస్లిం సోదరులు రహమత్‌ఖాన్, ఆమేర్, జలీల్ తదితరులు ఎంపీపీని కలిసి శాలువాలతో సన్మా నించారు. అనంత రం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకా ంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుం టూ ఆయురారోగ్యాలతో ఉం డాలని వారు ఆకాంక్షించారు.



ఎంపీపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు

# పార్టీకి కైలాష్ పతి గౌడ్ సేవలు మరువలేనివి

## - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు,ప్రోటోకాల్ చైర్మన్ హార్కర వేణుగోపాల్ రావు



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మార్చి 15): కాంగ్రెస్ పార్టీకి కైలాష్ పతి గౌడ్ సేవలు మరువలేనివని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు,ప్రోటోకాల్ చైర్మన్ హార్కర వేణుగోపాల్ రావు అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శేరిగూడ గ్రామంలో ఆయన ఓ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో బలంగా ఉందని దాన్ని మరింత పటిష్టం చేయాల్సిన బాధ్యత యువ నాయకుల పైనే ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ న్యాయం జరుగుతుందని, అనునిత్యం ప్రజా సమస్యలపైనే దృాఎష్టిసరించి విశ్రాంతి లేకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రమిస్తున్నారని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల కైలాష్ పతి గౌడ్ ను అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు వైభవపీతంగా చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి తాళ్ల కైలాష్ పత్తి గౌడ్ ఎంతో సేవ చేశారని ఆయనను కొనియాడారు.రాజకీయంగా పైకి ఎదిగి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జాయింట్ సెక్రటరీ నీరుడు సాయిరాజ్, కాంగ్రెస్ నాయకులు మాదాసు మహేందర్, ముదిగొండ శ్రీధర్, బినామోని సురేష్, మాదాసు విజయందర్, సీత రమేష్, మెడిబాయి ప్రవీణ్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము

## మున్సిపల్ కమిషనర్ బి. సత్యనారాయణ రెడ్డి







తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 15): తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలో గల అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ బి. సత్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో వార్డు కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ తో కలిసి 30 మంది పారిశుధ్య సిబ్బందితో ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకుండా ప్రతి ఒక్కరు జూట్ బ్యాగులను ఉపయోగించాలని అన్నారు.మున్సిపల్ పరిధిలో ఇంటింటికి చెత్త సేకరించే ఆటోలోనే తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు గా ఇవ్వాలన్నారు. ప్రజలు ఎవ్వరు కూడ చెత్తను బహిరంగ ప్రదేశాలో వేయకూడదన్నారు.ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో రోడ్డుకు ఇరువైపులా పొదలను తొలగించుట,గుంతలను పూడ్చుట, రోడ్లను చదును చేయుట ప్లాస్టిక్ సేకరణ,రోడ్లను శుభ్ర పరుచుట, కాలనీలల్లో దోమల నివారణకు పాగింగ్ చేయుట,దోమ లార్వ ను నియంత్రించే రసాయనలను పిచికారి చేయుట వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,నాగేష్, ఇ.ఇ హరీష్, జవాన్ శివ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం : ఎంపీపీ కృపష్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 15): ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎంపీపీ క్రుపేష్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు బదిలీ కావడంతో ఎంపీపీ ముఖ్య అతిథులుగా హాజరై బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను శాలువాతో సన్మానించి, మెమొంటోలు అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ ఎక్కడో ఒకచోట బదిలీ కాక తప్పదని అన్నారు. ఇబ్రహీంపట్నం ప్రజా పరిషత్ కార్యాలయంలో నిస్వార్థంతో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న అధికారులకు మనోధైర్యం కల్పించారు. ఇబ్రహీంపట్నంలో పేరు ప్రతిష్టలు సంపాదించినట్లుగానే ఇతర ప్రాంతాల్లో కూడా ప్రజా ప్రతినిధుల, ప్రజల మన్ననలు పొందాలని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటమ్మ, శ్రీనివాస్, సత్యనారాయణ, కార్యదర్శులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# భవానిమాత ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 15) : ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట భవానిమాత ఆలయంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఆలయంలో అమ్మవారినీ సతీసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశిస్సులతో ప్రజారంజక పాలన సాగిస్తామని, అందుకు అమ్మవారి ఆశిస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి దయతో నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాల మధ్య జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనురాధ దంపతులను ఆలయ అర్చకులు ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అల్కాపురి రోడ్‌లో అగ్నిప్రమాదం





మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 15)ః మణికొండ మున్సిపల్‌లోని అల్కాపురి కాలనీ రోడ్‌నెంబర్ 7 వద్ద అగ్నిప్రమాదం సంభవించింది. రోడ్ నెంబర్ 7వద్ద కరెంట్ వైర్‌లలో మంటలు చెలరేగడంతో వైర్ తెగి పడి ఫాస్ట్‌ఫుడ్ పక్కన చెట్టుపై పడి మంటలు పెద్దగా మారి ఫాస్ట్‌ఫుడ్ సిలిండర్లకు మంటలు అంటుకోవడంతో ఒక్కసారిగా సిలిండర్లు పెలి పెద్దగా అగ్నిప్రమాదం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు మున్సిపల్ అధికారులు సమాచారం ఇవ్వడంతో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్, ఇన్స్‌పెక్టర్ హరికృష్ణారెడ్డి వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఫైరింజన్ టైంకి రాకపోవడంతో ప్రైవేట్ వాటర్ ట్యాంకర్‌తో మంటలను అదుపులోకి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణికొండలో ఫైర్ స్టేషన్ లేకపోవడం చాలా దురదృష్టకరమని, ఇక్కడ ఫైర్ యాక్సిడెంట్ జరిగితే ఫైర్ ఇంజన్ ఫిలింనగర్ నుండి రావాలి అని చాలా టైం పడుతుందని అన్నారు. పెద్ద యాక్సిడెంటు జరిగితే చాలా నష్ట పోతామని ఇకనైనా ప్రభుత్వం మణికొండ మున్సిపల్‌కి ఫైర్ స్టేషన్‌ని మణికొండలో ఏర్పాటుచేయాలని అన్నారు.

# సన్నిధానం షెడ్డు తొలగింపు చర్చనీయాంశం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్15): మామిడిపల్లి రంగ నాయకులకాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిద్ధి రామలింగే శ్వర స్వామి ఆలయ ఆవరణలో షెడ్డు తొలగింపు చర్చనీయాంశంగా మారింది.బీఆర్ఎస్ కు చెందిన 12వ డివిజన్ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ పర్యవేక్షణలో నిర్మిస్తున్న ఆలయ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ఇదిలా ఉండగా ఇటీవల శివ మాల ధరించిన భక్తులు సన్నిధానం( వసతి కేంద్రం) సౌకర్యార్థం బీజేపీకి చెందిన మాజీ కౌన్సిలర్ ఈరంకి వేణు కుమార్ గౌడ్ ఆలయ ఆవరణలో రేకుల షెడ్డును నిర్మించారు.రెండు రోజుల క్రితం ఈ షెడ్డును కార్పొరేటర్ పవన్ తొలగిస్తుండడంతో శివ భక్తులు అడ్డుకున్నారు.ఇది సరి కాదంటూ వాదనకు దిగారు. ఆలయం పక్కన ఖాళీ స్థలంలో షెడ్డును తిరిగి నిర్మిస్తామని, ఎదురుగాఉంటే భక్తులకు ఇబ్బందిగా ఉంటుందని తొలగించాలంటున్నట్లు కార్పొరేటర్ వివరించారు. వద్దంటే ఇక్కడే కొనసాగిస్తానన్నారు.దీంతో ప్రస్తుతానికి వివాదం సద్దుమణిగింది.ఏదేమైనా స్థానిక వాట్సాప్ గ్రూపుల్లో గత మూడు రోజులు గా ఈ ఆలయ వివాదం చర్చనీయాంశంగా మారింది.కాలనీ వాసులు మాత్రం ఇరు వర్గాలు శాంతియుతంగా అందరి సమక్షంలో చర్చించి సమస్యనుపరిష్కరించాలని కోరుతున్నారు.

# ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ మార్చి 15 : ఆమనగల్లు పట్టణంలోని మసీదులలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మొదటి శుక్రవారం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ మాసం సందర్భంగా కఠోరమైన ఉపవాస దీక్ష అనంతరం ఈ నెలలో మొదటి శుక్రవారం రోజున ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది

## -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన తుంగతుర్తి రవి



మేడిపల్లి మేజర్ న్యూస్. మార్చ్ 15 అభివృద్ధి పనులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లలో పలు అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రభుత్వం రూ.1కోటి రూపాయలను కేటాయించడం పట్ల పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీతో మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధిలో బాగంగా ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద ప్రభుత్వం పీర్జాదిగూడకు 1 కోటి రూపాయల నిధులను ముంజూరి చేయడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు.మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 2,3.15 డివిజన్లలో మంచినీటి సరఫరాకు జలమండలికి రూ 36లక్షలు. అదేవిధంగా 3,10.13.15.22,23 డివిజన్లలో సామూహిక భవణాలతో పాటు 8వ డివిజన్ బీబీసాహెబ్ మక్తాలో సీసీరోడ్డు నిర్మాణానికి నిధులు వెచ్చించేందుకు కేటాయింపులు జరపడంతో ఆయన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్.మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి తదితరులకు ధన్యవాదములు తెలిపారు. పార్టీనాయకులు పలువురితో కలిసి జలమండలి పీర్జాదిగూడ విభాగం అధికారులు నిర్మల, తిరుపతి సమావేశమైయ్యారు.

అదేవిధంగా సామూహిక భవనాలు నిర్మించబోయే ప్రదేశాలను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.పీర్జాదిగూడకు రాష్ట్రప్రభుత్వం నిధులు విడుదల చేయడం పట్ల పీర్జాదిగూడ కార్పోరేషన్ ప్రజల తరుపున సీఎంకు కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు రాంరెడ్డి నగేష్ రంజిత్ రెడ్డి పవన్ గౌవ్.మోహన్,జంగాచారి, మీసాల నాయక్, అలుగువెల్లి సుదర్శన్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, ఎన్ ఎన్ కె దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో వార్డు అభివృద్ధికి కృషి

## -కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మీ కాశయ్య



భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మీ కాశయ్య.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 15) : అన్ని రంగాలలో వార్డు అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని పోచారం మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మీ కాశయ్య అన్నారు. పోచారం మున్సిపాలిటీ 2వ వార్డు పరిధి



భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించిన కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మీ కాశయ్య.

యంనంపేట్‌లోని మల్లిఖార్జున కాలనీ, శ్రీరామ కాలనీ, వసంత వ్యాలీ కాలనీలలో దాతల సహకారంతో దాదాపు రూ.15లక్షల నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, పాలకవర్గం సహకారంతో దశలవారిగ వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కర్యాక్రమంలో కాలనీ వాసులు పోలగోని కృష్ణగౌడ్, పోలగోని కొండల్ గౌడ్, రమేష్, నరేష్, కుమార్ గౌడ్, కృష్ణా ముదిరాజ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ స్కూల్లో ప్రవేశానికి డ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 15)ః మేడ్చల్ – మల్కాజిరి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు 2024 –25 విద్యా సంవత్సరానికి సంభందించి, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, రామంతాపూర్, బేగంపేట్ స్కూల్స్‌లోకి ప్రవేశానికి శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో డ్రా ద్వారా విద్యార్థులను ఎంపిక చేశారు. ఇందులో, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కేషూరాంల సమక్షంలో ఈ లక్కీ డ్రా లు తీశారు. ఈ డ్రాలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతాపూర్ కు పుల్లూరు భవిథ్ ఎంపికయ్యారు. అలాగే, బత్తుల నిశాంత్ వెయిటింగ్ లిస్ట్ లో వున్నాడు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ స్కూల్స్ కి గానూ తురుమెళ్ళ రెనీట ఎంపికయ్యారు. అలాగే, బస్వగాల రామయ్య తన్విక వెయిటింగ్ లిస్ట్ లో ఉంచారు. కార్యక్రమంలో సహాయ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.శ్రీకర్ రెడ్డి పాల్గొన్నారు.



# తల్లిదండ్రుల ఆశాజ్యోతి విద్యార్థులే

● పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు

సమావేశం ప్రధానోపాధ్యాయులుశ్రీనివాస్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 15)ః తాండూర్ మండల పరిధిలోని కరణ్ కోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో తొలి మెట్టు అని క్రమశిక్షణతో విద్యా విలువలను, మెలకువలను ఉపాధ్యాయుల నుండి నేర్చుకోవాలని పది పాయింట్లతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, లక్ష సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అలాగే తల్లిదండ్రుల ఆశాజ్యోతి విద్యార్థులేనని అభిప్రాయపడ్డారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, రోజమ్మ, ప్రభావతి, అనురాధ, నాజియా, భారతి, మోసిన్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# విధ్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



ప్రేమ్ కుమార్ (ఫైల్ ఫోటో)

ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 15)ః విధ్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందాడు.ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన మద్దులపల్లి ప్రేమ్ కుమార్(34) తండ్రి లక్ష్మయ్య శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో తమ వరి పొలంకు నీళ్లు పెడుతుండగా మోటర్ నడవక పోవడంతో స్టాటర్ లో కరెంటు ఆటోమేటిక్ వేసి వాగులోకి దిగి మోటార్‌ను సరిచేస్తుండగా ప్రమాద వశాత్తు మోటార్‌కు కరెంటు అర్తు రావడంతో అక్కడే పడిపోగా ప్రక్క పొలం వాళ్లు నీళ్లలో నుండి బయటకు తీసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా స్పృహ కోల్పోయి పడి ఉన్నాడు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.తండ్రి మదులపల్లి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన బి.ఎస్.అర్



బషీరాబాద్ మేజర్ న్యూస్ (మార్చ్ 15)ః బషీరాబాద్ మండలం క్యాధ్గిరా గ్రామానికి చెందిన బోయిని పెద్ద మోగులప్ప మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన ఆర్‌బిఓఎల్ సిఈఓ శ్రీనివాస్ రెడ్డి అనుచరులు.

# మా శారధ ఆసుపత్రి ఆద్వర్యంలో రోగులకు న్యూట్రీషన్ కిట్ అందజేత

## ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్



న్యూట్రీషన్ కిట్‌ను అందజేస్తున్న డాక్టర్ రాజశేఖర్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 15)ః

ప్రజారోగ్యం కొరకు మా శారద ఆసుపత్రి కృషి చేస్తుందని ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో మా శారద ఆసుపత్రిలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మా శారద ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ మాట్లాడుతూ... నిక్షయ పోషణ్ యోజన కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన సూచనల మేరకు రోగులకు న్యూట్రిషన్ కిట్స్ సుమారు 15 మందికి వితరణ చేశామన్నారు. ఒక్కొక్క న్యూట్రిషన్ కిట్ 500 రూపాయల ఖర్చు అవుతుందని ఆయన చెప్పారు. అదేవిధంగా మా శారద హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ చెకప్ ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అన్ని వ్యాదులకు చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ హెల్త్ క్యాంపులో డాక్టర్ సోహెల్, డాక్టర్ శ్రీకర్, డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సకాలంలో ఉపాధి కూలీలకు డబ్బులు వెంటనే ఇవ్వాలి

- ఉపాధి హామీ కూలీలకు.. గ్రామపంచాయతీ నుండి త్రాగునీరు అందించాలి
- గ్రామ సెక్రెటరీలకు ఆదేశాలు జారీ
- వర్షాకాలంలో నీరు నిలువ ఉండడానికి గుంతలు తవ్వండి
- ఈజీఎస్ అధికారులపై చర్యలు ఉంటాయ్
- నల్లవెల్లిలో డిఆర్‌డిఓ శ్రీలత. అడిషనల్ అధికారి సుభాషిని పర్యటన





యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 15): సకాలంలో ఉపాధి హామీ కూలీలకు డబ్బులు ఇవ్వకుంటే ఈజీఎస్ అధికారులపై తగు చర్యలు ఉంటాయని రంగారెడ్డి జిల్లా డిఆర్డిఓ శ్రీలత . అడిషనల్ అధికారి సుభాషిని హెచ్చరించారు. శుక్రవారం అనంతరం ... మండల పరిధిలో నల్లవెల్లి లో అకస్మాత్తుగా డి ఆర్ డి ఓ. శ్రీలతతో పాటు. అడిషనల్ అధికారి. ఇబ్రహీంపట్నం ఏపీ డి. పర్యటించారు. పనులకు హాజరైన ఉపాధి కూలీల హాజరు వివరాలను పరిశీలించారు. ఉపాధి కూలీలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనుల మీద పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఈజీఎస్ అధికారులను వారు ప్రశ్నించారు. సకాలంలో కూలి డబ్బులు ఇవ్వకపోవడం.. ఉపాధి పనులు ఎలా చేస్తారని వారు మండిపడ్డారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడానికి గుంతలు తీయాలని వారు సూచించారు. త్రవ్విన గుంతలను భవిష్యత్తులో భూగర్భ జలాలు పెంచడానికి ఈ పనులు ఉపయోగపడుతుందన్నారు. అటువంటి పనులను జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీల నుండి ఉపాధి హామీ కూలీలకు త్రాగునీరు సమస్య పరిష్కరించాలని అధికారులు సెక్రటరీలకు ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలపై ఏ ఒక్క అధికారిని నిర్లక్ష్యం వహించిన తగు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నర్సరీలను పరిశీలించారు. ఎండలు తీవ్రంగా ఉండడం వలన చెట్లు ఎండిపోయే అవకాశం ఉందని.. వాటిని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భూములు త్రవ్వడానికి గట్టిగా ఉందని జిల్లా అధికారులతో ఉపాధి కూలీలు మాట్లాడారు. స్కూలు డబ్బులు సరిగా పడటం లేదని పలువురు కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈజీ అధికారులను వారి సమస్యలను పరిష్కరించుటట్లు చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి. సెక్రటరీ కందాల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి15): టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి తనయుడు,చిలుక ఆర్యాన్ష్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని తన నివాసంలో కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం రేవంత్ రెడ్డి ఆర్యాన్ష్ రెడ్డికి ఆశీర్వాదం అందజేశారు.

## స్పీకర్‌పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

### జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 15): స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాత వీడియోను మార్ఫింగ్ చేసి కొత్త వీడియోగా సృష్టించి సోషల్ మిడియాలో పోస్ట్ చేసినారనే పిర్యాదు మేరకు వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి తెలిపారు. వివరలలోకి వెళ్లగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఒక సంఘటన విషయంలో సెల్ ఫోన్‌లో మాట్లాడుతున్న పాత వీడియోను శంకర్ అనే వ్యక్తి కొత్తగా ఇప్పుడే మాట్లాడినట్టు సృష్టించి తన యూట్యూబ్ ఛానల్ లో మరియు సోషల్ మిడియా లో పోస్ట్ చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయం పైన పిర్యాదు రాగ వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా జిల్లాలో సోషల్ మిడియా లో ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసిన, ఇతరుల మనోభావాలు దెబ్బతిసేవిధంగా మాట్లాడిన, శాంతి భద్రతలకు విఘతం కల్గించే వీడియోలు, ఫోటోలు పెట్టిన, ఇతర మాతస్థులను కించపరిచే విధంగా ప్రవర్తించిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి ఎన్.కోటిరెడ్డి తెలిపారు.

# మైనారిటీస్ స్టడీ సర్కిల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డి. సుధారాణి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 15): మైనారిటీస్ స్టడీ సర్కిల్‌ను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డి .సుధా రాణి కోరారు. తెలంగాణ రాష్ట్ర మైనారి టీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మైనారిటీ అభ్యర్థులకు గ్రూప్-1 సర్వీసెస్ ఎగ్జామినేషన్ కొరకు ఉచిత శిక్షణను అందించనుంది. ఏదైనా డిగ్రీ పూర్తి చేసుకున్న మైనార్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఇట్టి ఉచిత శిక్షణ (45) రోజులు కొనసాగుతోందన్నారు. మరియు మొదటగా దరఖాస్తు చేసుకున్న 100 మంది అభ్యర్థుల వరకే కోచింగ్ ఇవ్వబడునని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు మైనారిటీ (ముస్లిం ,క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు,జైనులు, పార్సీలు ) అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 25 లోగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం వికారాబాద్ లో సమర్పించాలన్నారు. సంబంధిత సాఫ్ట్ కాపీలను ఛీజీట్ఫ్ఛొటర్ఘుటఛ్ఝిజ్ఞుఝ్ఝు: జర్ఝుజీజూ.ఛొర్ఘు మెయిల్ చేసి దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు,ఎస్ ఎస్ సి , ఇంటర్ ఇంటర్,డిగ్రీ మార్కుల మెమో,గ్రూప్-1 సర్వీసెస్ ఎగ్జామినేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న రిజిస్ట్రేషన్ కాఫీ,పాస్పోర్ట్ సైజు ఫోటోలు-2 జతపరిచి మరియు ఇట్టి హార్డ్ కాపీలను మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయములో సమర్పించాలన్నారు. అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆమె కోరారు. ఏదైనా సమాచారం కొరకు ఫోన్ నెంబర్ 9912144364, 9440685713 సంప్రదించగలరని కోరారు.

## డిఫాల్టైన మిల్లర్లు ఏప్రిల్ మాసంలోపు సీఎంఆర్ రైస్‌ను అందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లింగా నాయక్



రైస్ మిల్లర్లతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 15):
సంవత్సరానికి సంబంధించిన సీఎంఆర్ రైసును అందించడంలో డిఫాల్ట్ అయిన మిల్లర్లు ఏప్రిల్ మాసం లోపు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగా నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..

2021-22 సంవత్సరానికి సంబంధించిన సీఎంఆర్ రైసును గడువులోగా పౌరసరఫరాల సంస్థకు అందించని నేపథ్యంలో జిల్లాలో కొందరు రైసుమిల్లర్లను డిఫాల్టర్లుగా ఉండిపోయారన్నారు. ఇలాంటి రైస్ మిల్లర్లు సమయాన్ని విధిస్తూ పెండింగ్ సీఎంఆర్ రైస్ ను ఏప్రిల్ మాసాంతపులోపు పౌరసరఫరాల సంస్థకు వంద శాతం చేరవేసేలా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణబాయి, రైస్ మిల్లర్ల జిల్లా అధ్యక్షుడు బాలేష్ గుప్తా, పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ ప్రజలందరూ సకాలంలో టాక్స్‌లు చెల్లించాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



శంకర్ పల్లి మేజర్ న్యూస్( మార్చు 15): ప్రతి ఒక్కరు సకాలంలో టాక్స్ లు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో ఇండ్లకు 15%, దుకాణాలకు 30% టాక్స్ లను తగ్గించి నిర్ణయించినట్లు వివరించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల లో గల ఇళ్లకు సమానంగా టాక్స్ లను నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. రామంతపూర్ లో ఇంతకు మునుపు 40% టాక్స్ ఇళ్లకు కట్టుచుండగా , ప్రస్తుతం 15% నిర్ణయించినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో అందరూ సకాలంలో టాక్స్ లు చెల్లిస్తే రూ. 4 కోట్లు వసూలు అవుతుందని, సకాలంలో టాక్సు చెల్లిస్తే మున్సిపల్ అభివృఎద్ధికి ఖర్చు పెట్టొచ్చని వివరించారు. దుకాణాల టాక్సుల విషయంలో 14 మంది కోర్టుకు వెళ్లగా వారందరికీ మున్సిపల్ చట్టాల కనుగుణంగా టాక్స్ లు సవరించినట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలందరూ సకాలంలో టాక్స్ లను చెల్లించి మున్సిపల్ అభివృఎద్ధికి సహకరించాలని కోరారు. ఆయనతోపాటు మేనేజర్ అంజన్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులను కాపాడే బాధ్యత అందరిపై ఉంది

- జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 15): వినియోగదారుల హక్కులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కార్యాలయంలో అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పౌరసరఫరాల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిఎస్ఓ రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రయోజనాలు, హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించాలన్నారు. 1986లో వినియోగదారుల చట్టం వచ్చిందని, ఈ చట్టాన్ని 2019లో మార్పు చేసి వినియోదారుల హక్కుల పరిరక్షణకు చట్టంగా రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్ లైన్ లో చూసి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు చేసే వస్తువు తయారీ చిరునామా గడువు తేదీలను చూసుకోవాలని తెలిపారు. రైతులు విత్తనాలు మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీ పట్ల జాగ్రత్త వహించాలని, కొనుగోలు చేసిన వస్తువులకు తప్పకుండా రశీదు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ సుగుణ బాయి, లీగల్ మెట్రాలజీ అధికారులు, రైస్ మిల్లర్లు, చౌక ధర దుకాణాల డీలర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.



# యాద్గార్ పల్లి రైతువేదిక రైతులకు శిక్షణ

హాజరైన రాజేంద్రనగర్ ఏడిఏ దివ్యజ్యోతి
ఆదిలక్ష్మి, ఏవో హిమబింధు, ఎయిఓ వందన



కీసర, మేజర్ న్యూస్:యాద్గార్ పల్లి రైతువేదికలో రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. శుక్రవారం జరిగిన రైతులకు శిక్షణ కార్యక్రమంకు రాజేంద్రనగర్ ఎడిఎ దివ్యజ్యోతి ఆదిలక్ష్మి ,ఏవో హిమబింధు ,ఎయిఓ వందనలు హాజరై రైతులకు పంటలు వాటి పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎడియే మాట్లాడుతూ... సేంద్రియ వ్యవసాయం మరియు తక్కువ ఖర్చుతో అధిక దిగు బడులు పొందడం ఎల అని వివరించారు. సేంద్రియ వ్యవసాయ గురించి వివరిస్తు ఆవు పేడ సిలంద్ర నాశిని అని ఆవు **ముత్రం యొక్క ఔషద గుణాలు తెలియజేశారు.వేస్ట్ డికంపోజర్:-**

వేస్ట్ డికంపోజర్ తయారి విధానం (200 లీటర్ల నీటిలో 2 కిలోల బెల్లం కలిపి వారం రోజులు పెటడం ద్వారా దీనిని. తాయారు చేయవచ్చున్నారు. దీనిని.



1:3 నిష్పత్తిలో నీటిలో కలిపి చల్లుకోవచ్చని వివరించారు.

**గార్బేజ్ ఎంజ్యేమ్ :-**

1:3:10 భాగాలలో బెల్లం, వంట ఇంటి చెత్త, నీళ్ళు కలిపి తయారు చేసుకోవచ్చు అని వివరించారు. దీనిని 500 లీటర్ల నీళ్ళకు /లీటరు నీళ్లు కలిపి పంట పొలలాలో చల్లుకోవచ్చని వివరించారు. 100 లీటర్ల నీళ్ళకు ఒక లీటరు కిటక నాశినిగా పని చేస్తుందని వివరించారు.

ఏడీఏ దివ్యజ్యోతి వెర్మీకంపోస్టుతయారి విధానం రైతులకు వివరించారు. పచ్చి రొట్టె ఎరువులు వేసుకోవడం వల్ల భూసారాన్ని కాపాడవచ్చని వివరించారు. వెర్మీ కంపోస్టు తక్కువ ఖర్చుతో సులువుగా తయారి విధానంతేలియజేశారు.ఎఫ్.టి.సి ఈ. ఓ హిమబిందు కాండం తొలుచు పురుగు నివారణ తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. పంట మార్పిడి మరియు సరైన సమయంతో. వరి నాటు వేయడం వలన కిటాకాలను నివారించ వచ్చు అని తెలియజేసారు. పంటకోత తర్వాత మడిని నీళ్ళలో నింపి మురగపెట్టి దున్నడం వల్ల చీడపీడలు నివారించవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమానికి ఏ.ఈ. ఓ వందన, రైతులు కొండల్ రెడ్డి, జూపల్లి కృష్ణ, మచ్చ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 15):ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు శుక్రవారం చెక్కులను పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ లోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డితో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజే శారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# మంచి ర్యాంక్ సాధించాలి

చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర,మేజర్ న్యూస్:నాగారం ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు మంచి ర్యాంక్ సాధించాలని చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి ఆకాంశించారు. నాగారం ప్రభుత్వ పాఠశాల టెన్త్ క్లాస్ విద్యార్థులు 182 మందికి హాల్ టికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్, పాఠశాల హెచ్ఎం తిరుపతి రెడ్డి, ప్రమీల, వనజ పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపట్ల అవగాహన అవసరం

ఏయూ డీన్ విజయ్ కుమార్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 15):ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని అనురాగ్ యూనివర్సిటీ డీన్ విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, సేవా పథకం ఆధ్వర్యంలో యూనివర్సిటీలో జాతీయ సేవా పథకం సంయుక్తంగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అనురాగ్ యూనివర్సిటీ డీన్ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డాక్టర్ వి.విజయ్ కుమార్ మరియు ఎన్ఎస్ఎస్ఎల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సి మల్లేశా, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పి ప్రసాద్, కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ నరసింహ రావు, అసిస్టెంట్ డైరెక్టర్ యూత్ అఫైర్స్ టిసిఎసిఎస్ హైదరాబాద్ జి రమేష్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్స్‌తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ యుక్త వయసు వారు సరైన అవగాహనలేకపోవడం వల్ల ఈ మహమ్మారి బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఎయిడ్స్ లాంటి వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం చాలా అవసరం అని తెలిపారు. విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ సొసైటీ తరపున అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పి ప్రసాద్ కాకతీయ యూనివర్సిటీ రిటైర్ నరసింహారావులు తమ కళాశాలకు వచ్చి విద్యార్థులకు అవగాహన కల్పించడం వ్యాధి నిర్మూలనకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం మంచి పరిణామమని అన్నారు. ఈ సందర్భంగా 24 సంవత్సరాలుగా పుట్టుకతోనే హెచ్ఐవితో బాధపడుతున్న యువతి ఈ సమాజంలో తాను బాధపడుతున్న బాధలు అనుభవాలను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ లెవెల్ రెడ్ రిబ్బన్ క్లబ్ యాక్టివిటీస్ భాగంగా పోస్టర్ మేకింగ్ - పి సాత్విక, ఎం. మానస మరియు ఎలక్యూషన్ కాంపిటీషన్ విజయతలు చేతన, కుసుం మరియు రెడిబన్ క్లబ్ స్టూడెంట్ బ్రాండ్ అంబాసిడర్స్ ఎం. సింధూ, డి. మనీషా లను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాలుగు యూనిట్ల ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ పి నవీన్, చిన్ని శ్రీనివాసరావు, మధుకర్, జి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న యువకులు

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 15):

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ ప్రజాతంత్ర రిపోర్టర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి షాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, మాలి శివకుమార్ రెడ్డి, రమేష్ గౌడ్, బాల్ రెడ్డి, సంజీవ్ కుమార్, బద్రి, చంద్ర శేఖర్, గోవర్ధన్, రాములు, రమాకాంత్, శ్రీనివాస్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే వ్యక్తి కిడ్నీలో 418 రాళ్లు..!

## -కిడ్నీ పనితీరు 27% మాత్రమే
## -మినిమల్లీ ఇన్వేజివ్ శస్త్రచికిత్సతో తొలగింపు,
## -నగరంలోని ఏఐఎన్‌యూ ఆస్పత్రి వైద్యుల ఘనత -వేసవిలో తక్కువ ఉప్పు..ఎక్కువ నీళ్లు తీసుకోవాలని సూచన

హైదరాబాద్, మేజర్ న్యూస్: కేవలం 27% మాత్రమే కిడ్నీ పనితీరు ఉన్న ఓ వ్యక్తి మూత్ర పిండాల్లోంచి నగరంలో యూరాలజీ, నెఫ్రాలజీ సేవలకు ప్రసిద్ధిగాంచిన ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్యూ) వైద్య నిపుణులు ఏకంగా 418 రాళ్లను తొలగించారు. పైపెచ్చు ఇదంతా మినిమల్లీ ఇన్వేజివ్ పద్దతిలో చేయడం మరో విశేషం. 60 సంవత్సరాల వయసున్న మహేష్ కిడ్నీలో అసాధారణ సంఖ్యలో రాళ్లు ఉండటంతో కిడ్నీ పనితీరు దారుణంగా దెబ్బతింది. ఆయనకు సంప్రదాయ శస్త్రచికిత్స కంటే మినిమల్లీ ఇన్వేజివ్ పద్ధతిలోనే శస్త్రచికిత్స చేయాలని డాక్టర్ కె.పూర్ణచంద్రారెడ్డి, డాక్టర్ గోపాల్ ఆర్. టక్, డాక్టర్ దినేష్ ఎం.ల నేతృత్వంలోని బృందం నిర్ణయించింది. అందుకోసం పెర్క్యుటేనియస్ నెఫ్రోలితోటమీ (పీసీఎన్ఎల్)ను ఎంచుకుంది. ఇందులో భాగంగా ప్రత్యేక పరికరాలతో చిన్న చిన్న రంధ్రాలు పెట్టారు. వాటిద్వారా కిడ్నీలోకి ఒక సూక్ష్మ కెమెరాను, లేజర్ ప్రోబ్లను పంపారు. ఆ కెమెరా చూపించిన దృశ్యాలతో కచ్చితంగా రాళ్లన్నింటినీ తొలగించగలిగారు. దీనివల్ల పెద్ద కోత అవసరం లేకపోవడంతో రోగికి నొప్పి అంతగా ఉండకపోవడంతో పాటు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.అసాధారణమైననైపుణ్యాలు ,కచ్చితత్వం అవసరమైన ఈ ప్రొసీజర్కు దాదాపు రెండు గంటలకు పైగా సమయం పట్టింది. మొత్తం వైద్యబృందం ప్రతి ఒక్క రాయినీ తొలగించి రోగికి ఊరట కల్పించింది. అద్భుతమైన ఇమేజింగ్ టెక్నాలజీతో పాటు అత్యాధునిక పరికరాలు ఈ మొత్తం ప్రక్రియలో కీలకపాత్ర పోషించాయి. దీంతో కిడ్నీ అతడి పనితీరు కూడా గణనీయంగా మెరుగుపడింది. ఇలా చిన్న రంధ్రం పెట్టి, దాని ద్వారానే మొత్తం 418 రాళ్లను తొలగించడం వైద్యపరమైన నైపుణ్యానికి ప్రతీక. మహేష్ అంతకుముందు ఎదుర్కొన్న ఇబ్బందులు, ఆ తర్వాత ఏఐఎన్యూ వైద్యబృందం చేసిన ప్రయత్నాలతో ఆయనకు కలిగిన ఊరట రోగుల విషయంలో వైద్యులు ఎంత శ్రమమైనా ఓర్చగలరనడానికి నిదర్శనం. వేసవి కాలం రావడంతో ఈ సీజన్లో కిడ్నీల్లో రాళ్లు ఎక్కువగా ఏర్పడే అవకాశం ఉంటుందని, అందువల్ల వీలైనంత వరకు ఉప్పు తక్కువగా, నీళ్లు ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలని ఏఐఎన్యూ వైద్య నిపుణులు సూచించారు.

## బీజేఎంసీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మేయర్‌కు వినతి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌ను క్యాంపు కార్యాలయం ఒకటవ వార్డు శివసాయినగర్ కాలనీ నుంచి పలువురు మహిళలు నీటి సమస్య, నూతన పైపులైన్ వేసి వాటికి ఇంటింటికి కనెక్షన్ ఇవ్వాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. మేయర్ సానుకూలంగా స్పందించి అధికారులు జనరల్ మేనేజర్, మేనేజర్‌తో చరవాణిలో మాట్లాడి వెంటనే కనెక్షన్ ఇవ్వాలని కోరారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న సిఎల్ శ్రీనివాస్ యాదవ్





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 15) : కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం పలు శుభ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దోసాడ అశోక్ చిన్నారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అదేవిధంగా దేవుని పడకల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రావిచెడు స్వామిగౌడ్ బంధువుల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌతరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, స్వామి గౌడ్, శ్రీధర్, గోవర్ధన్, నాగయ్య, కృష్ణ, మణికంత, మల్లేష్ పాల్గొన్నారు.

## విధ్యార్థుల భవిషత్ తరగతి గదుల్లోనే నిర్మాణం అవుతుంది

### కరెస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి






తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 15) : విధ్యార్థుల భవిషత్ తరగతి గదుల్లోనే నిర్మాణం అవుతుందని తలకొండపల్లి అక్షర స్కూల్ కరెస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అక్షర స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం అవుతుందనీ, ప్రస్తుత పోటి ప్రపంచానికి తగ్గట్టు మన స్కిల్స్‌ని మార్చుకోవాలని, అప్పుడే మనం ప్రపంచాన్ని జయించవచ్చని శ్రీనివాస్‌రెడ్డి విధ్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు సరిత, నసీం, దీప్తి, స్వాతి, ధరణి, రాధిక, భవానీ, విమల, దివ్య, సమ్రిన్, అశ్విని, సురేష్, సందీప్, మమత, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి నుంచి పోటీ చేస్తా అవకాశం కల్పించండి

## కాసోజు శంకరమ్మ విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అమరవీరుల కుటుంబాల తరఫున లోక్సభ ఎన్నికల్లో భువనగిరి స్థానం నుంచి పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని కాసోజు శంకరమ్మ రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గన్ పార్క్, అమరవీరుల స్తూపం వద్ద తొలితరం అమరులకు, మలిదశ ఉద్యమ అమరుడు, కుమారుడు కాసోజు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించిన అనంతరం మాట్లాడారు. శ్రీకాంతాచారి తెలంగాణ కోసం 2009లో ప్రాణాలు అర్పించి, నేటికీ 14 సంవత్సరాలు గడిచాయని గుర్తు చేశారు. తన స్వార్థం కోసం, తన కుటుంబం కోసం తన కుమారుడు చనిపోలేదని ఆవేదన చెందారు. తన బిడ్డతో పాటు తెలంగాణ కోసం 1200 మంది బిడ్డలు అమరులయ్యారని చెప్పారు. వీరందరి కుటుంబాల ఆకాంక్షలు నెరవేరాలంటే తాను చట్టసభల్లోకి ప్రవేశించాలని అన్నారు. గత 14 సంవత్సరాలుగా తనకు అన్యాయం జరుగుతున్న విషయం తెలంగాణ ప్రజలందరుకు తెలుసునని అన్నారు. ఈ దఫా నైనా తనకు తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటిస్తే చట్టసభల్లోకి వెళ్తానని అన్నారు. తన ఆకాంక్షను బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వానికి తెలిపానని, దానికి వారు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. లేకుంటే రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఎవరైనా.... తనను భువనగిరి అభ్యర్థిగా ప్రకటించిన బరిలో నిలుస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుటుంబంలో ఒక సభ్యురాలుగా తనను భావించి తనకు మద్దతు తెలపాలని వెల్లడించారు. ఏ పార్టీ తనకు అవకాశం కల్పించని ఎడల... స్వతంత్ర అభ్యర్థిగా సైతం బరిలో నిలిచేందుకు తాను సిద్ధమయ్యానని పేర్కొన్నారు. తనకు ఆర్థిక బలం లేకున్నా, తెలంగాణ ప్రజల బలం పుష్కలంగా ఉందని, వారి తరుపున లోక్సభ బరిలో నిలిచేందుకు, గెలిచేందుకు తనకు మెండైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ ఎన్నికల్లో గెలిచి చట్టసభల్లోకి ప్రవేశిస్తేనే తెలంగాణ అమరవీరుల ఆత్మ శాంతిస్తుందని ఆవేదనతో అన్నారు. తెలంగాణ బిడ్డల మరణాన్ని తట్టుకోలేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియమ్మకు తామంతా రుణపడి ఉంటామని ఈ సందర్భంగా అన్నారు. అన్ని పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటిస్తున్న నేపథ్యంలో, తన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని శ్రీకాంతాచారి త్యాగాన్ని తెలంగాణ గడ్డపై రెపరెపలాడేలా చేయాలని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్కలు తనకు అండగా నిలబడి ఈ ఎన్నికల్లో అమరుల కుటుంబాల ప్రతినిధిగా తనను లోక్ సభకు పంపాలని శంకరమ్మ గద్గద స్వరంతో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ నరసింహారావు, ఉద్యమకారులు సంతోష్, వసంత, నరసింహాచారి, శివ వాత్సల్య, సునంద, మణికంఠ చారి, వీరాచారి, వెంకటా చారి తదితరులు పాల్గొన్నారు.

## అనుముల శ్రీనివాస్‌కు కీర్తి పురస్కారం



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :నల్లగొండ జిల్లా లోని తన స్వగ్రామమైన గుండ్రాంపల్లి గ్రామంలో స్నేహితుల తో కలిసి 2006 సంవత్సరం లో గ్రామ గ్రంథాలయం నెలకొల్పారు. అదే స్ఫూర్తితో ఉభయ తెలుగు రాష్ట్రాలలో ,కడప, చిత్తూరు, సూర్యపేట, నల్లగొండ, కరీంనగర్ మొదలైన జిల్లాలలో పలు గ్రామాలలో గ్రంథాలయాలను ప్రారంభించడానికి కృషి చేశారు.సేకరించిన పుస్తకాలను అనేక గ్రంథాలయాలకు బహూకరిస్తున్నారు. గత రెండు దశాబ్దాలుగా చేసిన కృషిని గుర్తించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారు 2022 సంవత్సరానికి గాను కీర్తి పురస్కారాన్ని మార్చి 21 ,2024 న నాంపల్లి లోని యూనివర్సిటీ లో ప్రదానం చేయనున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 25మంది లైబ్రరీ స్టూడెంట్స్! ః లైబ్రేరియన్ జీ.మంజుల వాణి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః బీఎల్‌పీకాలనీ (డీడీకాలనీ) హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ పరిధిలోని శాఖాగ్రంథాలయంలో సుమారు 25మందికి పైగా ఇటీవల ప్రకటించిన ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈమేరకు లైబ్రేరియన్ జీ.మంజుల వాని ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. ఉద్యోగాలు పొందిన గ్రంథాలయంలో చదువుకున్న నిరుద్యోగు యువతీ యువకులు వీరే–ఆర్. గిరిబాబు (గ్రూప్4), ఆర్.వెంకటేశ్(పోలీసు కానిస్టేబుల్), సాయిదీపక్(ఫైర్ కానిస్టేబుల్),చాణిక్య(సివిల్ కానిస్టేబుల్), శివకుమార్(పోలీసు కానిస్టేబుల్),అశోక్ చక్రవర్తి(సివిల్ కానిస్టేబుల్),ఇమ్రాన్(సివిల్ కానిస్టేబుల్), అప్సర(సివిల్ కానిస్టేబుల్), మహేశ్(పోలీసు కానిస్టేబుల్), వెంకన్న(పోలీసు కానిస్టేబుల్),పరమేశ్(ఏఆర్ కానిస్టేబుల్), మహేశ(సివిల్ కానిస్టేబుల్), కుమారి(స్టాఫ్ నర్స్),రజిత(స్టాఫ్‌నర్స్),పద్మ(స్టాఫ్ నర్స్), యశ్వంత్ (స్టాఫ్‌నర్స్), దుర్గ(స్టాఫ్ నర్స్), పి.నరేశ్(రైల్వేగూడ్స్,గార్డ్స్),రవి(రైల్వే),నవీన్(ఎస్ఎస్‌సీ)

## 30న బ్రాహ్మణ వటువులకు సామూహిక ఉపనయనములు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ వనస్థలిపురం వారి ఆధ్వర్యంలో బ్రాహ్మణ వటువులకు ఈనెల 30వ తేదీన సామూహిక ఉప నయనములు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోచంపల్లి శ్రీధర్‌రావు, నందిరాజు లక్ష్మినారాయణ తెలియజేశారు. వనస్థలిపురం గురుద్వార్ రోడ్డులోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ఉదయం 6.45 గంటలకు జరుగనున్న ఈ ఉప నయనముల కార్యక్రమ పూర్తి వివరాలకు 9848224586, 9652236673, 6302454218 ఫోన్ నెంబర్‌లలో సంప్రదించాలని వారు తెలిపారు.

## ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను : కె.యం ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీ దుర్గా మాత ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కె.యం ప్రతాప్ అన్నారు. 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ లో, శ్రీ దుర్గా మాత ఆలయ పునర్ నిర్మాణానికి సహకరించమని శుక్రవారం దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం ప్రతాప్ ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ లను కోరారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ శ్రీ దుర్గా మాత ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. గతంలో కూడా వినాయక్ నగర్ ని అభివృాద్ధి పరిచామన్నారు. వినాయక్ నగర్ ఆలయ కమిటీ వారికి, సంక్షేమ సంఘం వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ ఆలయ కమిటీ సభ్యులు నర్సింగరావు, నదీమ్రాయి, యాదగిరి, వెంకటయ్య, చంద్రయ్య, సుధాకర్, నందు సింగ్, మురళి, పాండు, నాగరాజు, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పావురాల సందడి..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃకవి ఆర్ద్ర రాసిన కవిత.. ఆయన మాట ల్లోనే... నీలాకాశంలో అలల్లా ఎగిరివచ్చే పావు రాలు...అవి కను రెప్పలపై వాలి నిదురను పట్టు కొస్తాయా..దేహంపై వాలి ఆత్మను ఎగురేసుకు పోతా యా.. మనసుపై వాలి ప్రేమ ను చిగురి స్తాయా..చైతన్యంపై వాలి జీవితాన్ని వెలుతురు చేస్తాయా.. నీలాకాశంలోఈదులాడుతూ సాగే ఈ పావురాలుఏం మోసు కొస్తాయో..ఏ వానలు..ఏ కలలు కురిపిస్తాయో...!!'ఆర్ద్ర'